క్లుప్తంగా

జగన్‌తోనే క్రైస్తవులకు గౌరవం

ఉండి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే క్రైస్తవులకు సముచిత గౌరవం లభిస్తోందని వైఎస్సార్‌సీపీ క్రిష్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మేడిద జాన్సన్ అన్నారు. శనివారం ఉండి మండలం చెరుకువాడలో నిర్వహించిన మండల పాస్టర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రైస్తవుల అభివృద్ధికి రాష్ట్రంలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. యెరూషలేం యాత్రకు కూడా ప్రభుత్వం సబ్సిడీ అందిస్తున్నట్టు చెప్పారు. త్వరలోనే మండలంలోని పాస్టర్లకు ఇన్సూరెన్స్‌లు కట్టే ఏర్పాటు చేసి, తానే స్వయంగా 50 శాతం చెల్లిస్తానని జాన్సన్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జాన్సన్ దంపతులను పాస్టర్లు సత్కరించారు. కార్యక్రమంలో యుపీఏ గౌరవాధ్యక్షుడు ఈలి డేవిడ్‌మార్క్, అధ్యక్షుడు ఎస్.వరధానం, కారోయదర్శి పాస్టర్ ఎలీషా, పాస్టర్లు సువర్ణరాజు, నీతిపూడి యోహాను, డేనియల్, మార్టిన్ లూథర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేసేందుకే వలంటీర్ల వ్యవస్థ

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



సురక్ష సభలో ధ్రువ పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్



నాగిడిపాలెంలో సర్టిఫికేట్లు అందిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

భీమవరం (ప్రకాశంచౌక్): దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా గడపగడపకు ప్రభుత్వపాలనను చేరువ చేసేందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ల వ్యవస్థను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శనివారం భీమవరంలోని 7, 19, 33 వార్డు సచివాలయాల వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులకు పలు రకాల ధ్రువ పత్రాలను అందజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని చెప్పారు. పేదలకు మేలు చేస్తుంటే సహించలేని చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు తమ అక్కసును సీఎం జగన్‌పై చూపిస్తున్నారని ఆరోపించారు. ప్రజల ఆశీస్సులతో రాబోయే ఎన్నికల్లో 175 సీట్లకు 175 సీట్లను దక్కించుకుంటామని ఎమ్మెల్యే శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఆయా క్యాంపుల్లో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, గౌడ కార్పొరేషన్ డైరక్టర్ కామన నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఏఎస్ రాజు, జేసీఎస్ కన్వీనర్లు చెల్లబోయిన సూర్యప్రకాష్, నల్లం రాంబాబు, గాదిరాజు తాతరాజు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

లబ్ధికోసమే విమర్శలు

వీరవాసరం: రాజకీయ లబ్ధి కోసమే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు వలంటీర్ వ్యవస్థపై పలు ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆరోపించారు. వీరవాసరం మండలం వీరవాసరం, రాయకుదురు సచివాలయాల వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, గూడూరి ఓంకార్, చికిలే మంగతాయారు, గెడ్డం భారతి, మానుకొండ ప్రదీప్, పోలిశెట్టి సత్యనారాయణ, గొలగాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

భీమవరం అర్బన్: ప్రజా పరిష్కారమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. భీమవరం మండలం నాగిడిపాలెం, నరసింహపురం గ్రామాల్లో శనివారం జగనన్న సురక్ష సభలు నిర్వహించారు. నాగిడిపాలెం సభలో కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ అర్హత ఉన్న ఏ ఒక్కరూ లబ్ధిపొందకుండా మిగిలిపోకూడదన్న తపనతో, ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్నా దానిని పరిష్కరించాలన్న చిత్తశుద్ధితో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ సభ్యులు కాండ్రేగుల నరసింహరావులు మాట్లాడారు. లబ్ధిదారులకు వివిధ సర్టిఫికేట్లను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వై.రవికుమార్, ఎంపీడీఓ కె.వెంకటలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రానికి రక్ష

ఉండి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే రాష్ట్రానికి రక్ష అని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. ఉండి మండలం యండగండిలోని రెండు సచివాలయాల్లో గ్రామ సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు అధ్యక్షతన జనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీఎల్ పలువురికి వివిధ ధ్రువ పత్రాలను అందజేశారు. సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందించడంలో వలంటీర్లు ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, వైస్ ఎంపీపీ దత్తాల సుజాతరాణి, ఎంపీడీఓ ఏవీ అప్పారావు, ఇన్‌చార్జి తహసీల్దార్ ఎస్వీఎస్ నాయుడు, ఏఓ బి.సంధ్య, జగనన్న సురక్ష మండల కన్వీనర్ బి.రామకృష్ణ, సచివాలయ కన్వీనర్లు వర్ధనపు ప్రసంగి, వేగేశ్న వేణు, బొడ్డు సూరమ్మ, వెలగపల్లి టోని, వీరవల్లి సర్వేస్వరరావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు గోపాలకృష్ణమూర్తి పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజలకు మేలు

కాళ్ల: జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతోందని ఎంపీడీఓ స్వాతి, తహసీల్దార్ కృష్ణారావు అన్నారు. కాళ్ల మండలం ఏలూరుపాడు, బొండాడ గ్రామాల్లో జగనన్న సురక్ష సభలు నిర్వహించారు. గ్రామస్తులకు అవసరమైన సర్టిఫికెట్స్‌ను అధికారులు, ప్రజాప్రతినిధులు అందజేశారు. సర్పంచ్‌లు మన్నె వరలక్ష్మి నాగరాజు, భూపతిరాజు జగ్గారాజు, ఎంపీటీసీ సభ్యులు మన్నే శ్రీనివాస్, చిన్నాపరపు రాంబాబు, దాట్ల బాపిరాజు, పెనుమత్స రంగరాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ బియ్యం దుకాణం ఏర్పాటు

ఉండి: ప్రభుత్వం తక్కువ ధరలకే బియ్యం అందజేస్తున్నట్టు మండల ప్రత్యేకాధికారి ఎం.రవికుమార్ తెలిపారు. ఉండి కోఆపరేటివ్ బ్యాంక్ గోడౌన్ వద్ద పౌర సరఫరాల శాఖ బియ్యం కౌంటర్లను శనివారం రవికుమార్, ఇన్‌చార్జి తహసీల్దార్ ఎస్వీఎస్ నాయుడు ప్రారంభించారు. బియ్యం సాధారణ రకాలు కిలో రూ.34, రూ.40, సూపర్ ఫైన్ రకం రూ.46కే అందిస్తున్నట్టు చెప్పారు.

22న ప్రత్యేక లోక్‌అదాలత్

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం కోర్టు పరిధిలోని మోటారు వాహన ప్రమాద బీమా నష్ట పరిహార కేసులు, భూ నష్ట పరిహార కేసులు రాజీ చేసుకొనేందుకు భీమవరంలో ఈ నెల 22న ప్రత్యేక లోక్‌అదాలత్ నిర్వహించనున్నట్టు మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి పి.సత్యాదేవి తెలిపారు.

పథకాలతో సర్వత్రా హర్షం



పథకాల లబ్ధిని వివరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

పాలకోడేరు: సంక్షేమ పథకాల అమలుపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. శనివారం ఆయన విస్సాకోడేరులో రెండో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న తాగునీరు, డ్రెయినేజీ సమస్యల పరిష్కారానికి సర్పంచ్ హామీ ఇచ్చారని పీవీఎల్ తెలిపారు. ధ్రువ పత్రాలు తదితర సమస్యలు ఉంటే ఈనెల 25న జగనన్న సురక్ష కార్యక్రమం పరిష్కరిస్తారని చెప్పారు. గ్రామంలో ఇటీవల సుమారు రూ.30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను పీవీఎల్ ప్రారంభించారు. సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రీనివాసరాజు, దుండి అశోక్ బాబు, సామంతపూడి బాబు, పిన్నమరాజు సహదేవరాజు, ఉప సర్పంచ్ కందుల నాగరాజు, గుండు నాగేశ్వరరావు పిన్నమరాజు పృథ్వీరాజు, సొసైటీ చైర్మన్ గెడ్డం జోషి, ఎంపీటీసీలు బొల్లం గాంధీ, లక్ష్మీపతి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యురాలు డీఆర్ స్వర్ణలత, పి రిఛీకిట్స్, ఆరేపల్లి శ్రీనివాస్, సర్పంచులు భూపతిరాజు వంశీకృష్ణంరాజు, ఇంజేటి మరియమ్మ, చింతపల్లి వెంకటనారాయణ, కుక్కల సాయికృష్ణ, పాలా చిన్న, నూకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టెడ్‌ఎక్స్ విష్ణు ఇనిస్టిట్యూట్ పోస్టర్ విడుదల

భీమవరం (ప్రకాశంచౌక్): విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో టెడ్‌ఎక్స్ విష్ణు ఇనిస్టిట్యూట్ పోస్టర్, లోగోను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దశిక సూర్యనారాయణ మాట్లాడుతూ టెడ్‌ఎక్స్ ఈవెంట్ ద్వారా సంఘంలో కొత్త ఆవిష్కరణలు సృష్టించవచ్చని తెలిపారు. దీనిని ఉపయోగించుకుని విద్యార్థులు కమ్యూనికేషన్, సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపర్చుకోవచ్చన్నారు. టెడ్‌ఎక్స్ గ్లోబల్ కోఆర్డినేటర్ ఆకాశ్ మల్లారెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్‌లో ఐదో కేంద్రంగా విష్ణు ఇనిస్టిట్యూట్ టెక్నాలజీలో టెడ్‌ఎక్స్ ప్రారంభించామని చెప్పారు. టెడ్‌ఎక్స్ ఆర్గనైజర్, సీఎస్సీ విద్యార్థి దశిక వైష్ణవి పీపీటీ ద్వారా ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

భీమవరం (ప్రకాశంచౌక్): స్థానిక భారతీయ విద్యాభవన్ స్కూల్‌లో వివిధ రంగాలకు విద్యార్థి లీడర్స్‌ను ఎంపిక చేసినట్టు ప్రిన్సిపాల్ రామాదేవి తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అడిషనల్ ఎస్పీ ఏవీ సుబ్బరాజు, స్కూల్ సంచాలకులు డాక్టర్ బీవీ శేషగిరిరావు మాట్లాడుతూ స్కూల్ నుంచే నాయకత్వ లక్షణాలు అలవారుచుకోవాలని సూచించారు. మంచి నడవడిక, మనసంస్కృతీ సంప్రదాయాలు నేర్చుకొంటూ ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు, స్కూల్‌కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో టీచర్స్ దుర్గా ప్రసాద్, దుర్గారెడ్డి, సురేష్, చిన్నారావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

అమ్మవార్లకు ఆషాఢ సారె సమర్పణ

భీమవరం (ప్రకాశంచౌక్): ఆషాఢ మాసం ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక మెంటేవారితోట బాలత్రిపుర సుందరీదేవి అమ్మవారికి 108 రకాల స్వీట్స్, పండ్లతో పట్టణానికి వలవల కుటుంబ సభ్యులు, గొడవర్తి రామ శ్రీను దంపతులు అమ్మవారికి ఆషాఢ మాస సారె సమర్పించారు. మెంటేవారితోటలో సారె ఊరేగింపు నిర్వహించారు.

వీరవాసరం కనకదుర్గమ్మ ఆలయంలో..

వీరవాసరం: వీరవాసరం గ్రూపు ఆలయాల్లోని కనకదుర్గమ్మవారికి గ్రామస్తుల సహకారంతో శనివారం ఆషాడ మాసం సారే సర్పించుకున్నారు. గ్రామ సర్పంచ్ చికిలే మంగతాయారు, నూకల కనకారావు, ఆలయ ఈఓ పులగం నారాయణరావు కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కందుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ జయలక్ష్మి మృతి

ఉండి: అనారోగ్యంతో భీమవరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోన్న ఉండి మాజీ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ నాయకురాలు గడి జయలక్ష్మి శనివారం మృతి చెందారు. జయలక్ష్మికి భర్త, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు నివాళులర్పించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఉండి: రొయ్యల ట్రే మెడపై పడి కూలీ చికిత్స పొందుతూ మృతి చెందాడు. గణపవరం మండలం కేశవరానికి చెందిన నల్లి కుటుంబరావు(59) ఈ నెల 13న ఉండి మండలం కోలమూరుకు చెందిన రైతు కూనపరాజు రామచంద్రరాజు రొయ్యల చెరువు పట్టుబడికి వచ్చాడు. ట్రేలు మోస్తుండగా తలపై ఉన్న ట్రె జారి మెడపై పడి గాయపడ్డాడు. కుటుంబరావు కుమారుడు నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కె.గంగాధరరావు తెలిపారు.